## విలేకరులు కావలెను

హిందుస్థాన్ మీడియా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జులు, మండలాలవారిగా విలేకరులు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి
9000306455



hindustanmedia333@gmail.com APTEL / 2004 / 19136

# హిందుస్థాన్ మీడియా

తెలుగు దిన పత్రిక

సామాన్యుడి నేస్తం






ఎడిటర్ : తాడెం. ప్రశాంత్ సిద్దిపేట సంపుటి : 1 సంచిక : 56 బుధవారం జూన్ 24 2026, పేజీలు - 4 వెల :2/-


## ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్



హిందుస్థాన్ మీడియా :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత జీవిత బీమా పథకాన్ని ఎల్లుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ పథకం కింద అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1.20 కోట్ల వరకు ఉచిత జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. సహజ మరణం, ప్రమాద మరణం వంటి సందర్భాల్లో బీమా ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో లక్ష ఇళ్ల ప్రాజెక్ట్

-కొత్త పథకానికి పేరు సూచించండి..
రూ. లక్ష బహుమతి గెలుచుకోండి




హిందుస్థాన్ మీడియా :
నగరంలో క్యూర్ (ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం) పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి హౌసింగ్ బోర్డు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ కొత్త పథకానికి పేరు సూచించాలంటూ బోర్డు కోరుతోంది. మంచి పేరు సూచించిన వారికి రూ.1 లక్ష బహుమతి అందజేస్తామని ప్రకటించింది. ఈ పథకానికి ప్రజల నుంచే పేరు తీసుకోవాలని బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ నెల 28 వరకూ సోషల్ మీడియా వేదికగా పోటీ నిర్వహించనున్నారు. ‶స్త్రష్టు.శీటటఅఎఖ్రుశ్రీ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎంట్రీలకు అవకాశం కల్పిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. ఆసక్తి ఉన్న వారు లక్ష ఇళ్ల పథకానికి మంచి పేరు సూచించి బహుమతిని సొంతం చేసుకోండి మరి.

**సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో లక్ష ఇళ్ల ప్రాజెక్ట్..**
క్యూర్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఫ్లాట్ల నిర్మాణం జరుగుతోంది. ఇళ్ల కేటాయింపును లాటరీ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి త్వరలో పూర్తి మార్గదర్శకాలను కూడా సూచించనున్నారు. ఇందులో ప్రజలను భాగస్వాములుగా చేసేందుకు హౌసింగ్ బోర్డు.. ఈ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

## గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోండి
## కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు తుమ్మల విజ్ఞప్తి



హిందుస్థాన్ మీడియా :
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరఫున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో
## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం



హిందుస్థాన్ మీడియా :
ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి నిన్న(సోమవారం) కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, ఈరోజు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్ సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.

**కిషన్ రెడ్డి పోస్ట్...**
'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# హైదరాబాద్ మెట్రో స్వాధీనం,
# విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్



హిందుస్థాన్ మీడియా :
హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు (Hyderabad Metro Expansion) భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి .. కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి.

**40 నిమిషాల పాటు సంయుక్త సమావేశం.**
ఈరోజు (మంగళవారం) ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్ (రైల్వే శాఖ), జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు.

**కన్సల్టెంట్‌గా 'SBICAPS' ఎంపిక.. విధివిధానాలు ఇవే..**
మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను 'SBICAPS' (SBI Capital Markets) కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది.

**ఫేజ్-1 వాల్యుయేషన్:**
ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ (వాల్యుయేషన్) రుణ సేకరణపై SBICAPS రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది.

**ఫేజ్-2 నివేదిక:**
ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది.

**ప్రభుత్వాల నిర్ణయం:**
ఈ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి.

**ప్రక్రియను వేగవంతం చేసేందుకు 'సమన్వయ కమిటీ'**
కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేంద్రప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ (MA&UD) ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ (DPR) లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల ప్రక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది.

### తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు
## లైన్ క్లియర్ అయినట్లేనా?



హిందుస్థాన్ మీడియా :
తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు బాధ్యతలు చేపట్టేందుకు లైన్ క్లియర్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర సీఎస్‌గా సేవలందిస్తున్న కె. రామకృష్ణా రావు పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సీఎస్ ఎంపికపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని మన్నించిన కేంద్ర ప్రభుత్వం, కేంద్ర సర్వీసుల్లో ఉన్న సంజయ్ జాజును తిరిగి మాతృ రాష్ట్ర కేడర్‌కు (తెలంగాణకు) పంపుతూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పరిపాలనపై సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన్ను.. సీఎస్ స్థానంలో నియమించేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే నిన్న ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సంజయ్ జాజు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో తాజా పరిణామాలు, పరిపాలనాపరమైన అంశాలపై వీరిద్దరి మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ ఏ 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల కల సాకారమవుతుందా?

జూన్ 23 (హిందుస్థాన్ మీడియా)

ఒక రాష్ట్రం భవిష్యత్తును నిర్ణయించేది కేవలం దాని సహజ వనరులు కావు. ఆ రాష్ట్రం ఎంత పెద్ద కలలు కంటుందో, ఆ కలలను సాకారం చేసేందుకు ఎంత దృఢ సంకల్పంతో ముందుకు సాగుతుందో అన్నదే దాని గమ్యాన్ని నిర్దేశిస్తుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించిన 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం తెలంగాణ రాజకీయ, ఆర్థిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేవలం పదేళ్లు మాత్రమే అయ్యాయి. సాధారణంగా ఒక రాష్ట్రం పరిపాలనా స్థిరత్వాన్ని సాధించడానికే దశాబ్దాలు పడుతుంటాయి. అలాంటి పరిస్థితుల్లో ప్రపంచ స్థాయి ఆర్థిక శక్తిగా ఎదగాలనే లక్ష్యాన్ని ప్రకటించడం సాహసోపేత నిర్ణయమే. అయితే అభివృద్ధి చరిత్రను పరిశీలిస్తే, ప్రతి గొప్ప మార్పు ఒక ధైర్యమైన కలతోనే ప్రారంభమైందనే విషయం స్పష్టమవుతుంది. “పెద్ద కలలు కనండి” అని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన పిలుపు కేవలం తాత్విక సందేశం మాత్రమే కాదు; అది అభివృద్ధికి మార్గదర్శక సూత్రం. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ నాకు ఒక కలఉంది అని, “ప్రతి గొప్ప మార్పు ఒక కలతో ప్రారంభమవుతుంది” అన్నారు. నేడు ఆ ఆలోచన తెలంగాణలో కొత్త ఉత్సాహంతో ప్రతిధ్వనిస్తోంది. ఆర్థిక లక్ష్యాలు ప్రకటించడం సులభం. వాటిని సాధించడానికి నమ్మకమైన నాయకత్వం అవసరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా చురుకైన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రపంచ పెట్టుబడిదారులతో సమావేశాలు, తెలంగాణకు ప్రత్యేక ఆర్థిక గుర్తింపును కల్పించే ప్రయత్నాలు, అభివృద్ధిని సామూహిక లక్ష్యంగా మార్చే కృషి -- ఇవన్నీ ఆయన నాయకత్వ శైలిని ప్రతిబింబిస్తున్నాయి. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అనే లక్ష్యాన్ని ప్రకటించడం ద్వారా రేవంత్ రెడ్డి కేవలం ప్రణాళికను కాదు, ప్రజల ముందుకు ఒక సవాల్‌ను ఉంచారు. ప్రభుత్వ కార్యక్రమం నుంచి ప్రజల ఉద్యమంగా ... తెలంగాణ అభివృద్ధి దృష్టిలో అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఆర్థిక అభివృద్ధి కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా ఉండకూడదు. అది ప్రజల ఉద్యమంగా మారాలి క్షిణ కొరియా ఆర్థిక అద్భుతం




వెనుక ప్రజల భాగస్వామ్యం ఉంది. సింగపూర్ అభివృద్ధి వెనుక పౌరుల బాధ్యత ఉంది. అదే స్ఫూర్తి తెలంగాణలో కూడా అవసరం. ప్రస్తుతం తెలంగాణ స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డీపీ) సుమారు 75 బిలియన్ డాలర్ల పరిధిలో ఉంది. అక్కడి నుంచి మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకోవడం అనేది సాధారణ లక్ష్యం కాదు. దీనికి నిరంతర వృద్ధి, సమర్థవంతమైన విధానాలు, రాజకీయ స్థిరత్వం, ప్రజల భాగస్వామ్యం అన్నీ సమన్వయంతో పనిచేయాలి. అయితే తెలంగాణకు కొన్ని ప్రత్యేకమైన బలాలు ఉన్నాయి. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోని ప్రముఖ సాంకేతిక, ఔషధ, సేవారంగ కేంద్రంగా ఎదిగింది. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, యాపిల్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థల కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. అయితే తదుపరి దశలో తెలంగాణ స్వంతంగా ప్రపంచ స్థాయి డీప్-టెక్ సంస్థలను, యూనికార్న్ స్టార్టప్‌లను సృష్టించాలి. ప్రపంచంలోని అగ్రశ్రేణి సంస్థలు తమ కార్యకలాపాలను ఇక్కడ నిర్వహిస్తున్నాయి. యువ జనాభా, వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణీకరణ, మెరుగైన మౌలిక సదుపాయాలు రాష్ట్రానికి అనుకూలంగా ఉన్నాయి. అయితే హైదరాబాద్ అభివృద్ధి ఒక్కటే సరిపోదు. నిజమైన అభివృద్ధి అంటే జిల్లాల అభివృద్ధి. వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ వంటి ప్రాంతాలు కూడా సమాన అవకాశాలు పొందినప్పుడే రాష్ట్ర సమగ్రాభివృద్ధి స్థిరంగా ఉంటుంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం ఒకదానికొకటి తోడ్పడే విధంగా అభివృద్ధి చెందాలి. ప్రత్యేకంగా యువతకు నైపుణ్యాభివృద్ధి అత్యంత కీలకం. కృత్రిమ మేధస్సు, డిజిటల్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక తయారీ రంగాల్లో ప్రపంచం వేగంగా మారుతోంది. తెలంగాణ యువతను ఆ మార్పులకు సిద్ధం చేయగలిగితేనే జనాభా ఒక ఆర్థిక శక్తిగా మారుతుంది. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రవాసులు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది. పెట్టుబడులు, స్టార్టప్‌లు, విద్యా సంస్థలు, పరిశోధన రంగాల్లో వారి సహకారం రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపునిస్తుంది. అయితే ఏ ఆర్థిక లక్ష్యమైనా కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా మిగిలిపోతే ఫలితం పరిమితంగానే ఉంటుంది. దానిని ప్రజల ఉద్యమంగా మార్చగలిగినప్పుడే విజయం సాధ్యమవుతుంది. దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల అభివృద్ధి గాథలు ఈ విషయాన్నే నిరూపించాయి. ప్రభుత్వ సంకల్పానికి ప్రజల శ్రమ, సామాజిక బాధ్యత, వ్యాపార దృక్పథం తోడైతే అసాధ్యం అనుకున్న లక్ష్యాలు కూడా సాకారమవుతాయి. రేవంత్ రెడ్డి ప్రకటించిన మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధ్యాసాధ్యాలపై చర్చ కొనసాగవచ్చు. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం. తెలంగాణ అభివృద్ధి చర్చ ఇప్పుడు రోజువారీ రాజకీయాలను దాటి భవిష్యత్తు తరాల దిశగా సాగుతోంది. అదే ఈ లక్ష్య ప్రకటనలోని అసలు బలం. 2047 ఇంకా రెండు దశాబ్దాల దూరంలో ఉంది. నేడు పాఠశాలల్లో ఉన్న విద్యార్థులే అప్పటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నడిపించే తరం అవుతారు. వారికి అవకాశాలు కల్పించడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికీ చేరేలా చూడటం, సమగ్ర వృద్ధిని సాధించడం ప్రభుత్వంతో పాటు సమాజం మొత్తం బాధ్యత. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం ఒక చారిత్రక పోరాట ఫలితం. ఇప్పుడు దాని ముందున్న సవాలు అభివృద్ధి ద్వారా చరిత్ర సృష్టించడం. కల ఉంది. దిశ ఉంది. నాయకత్వం ఉంది. ఇక మిగిలింది ప్రజల సంకల్పం మాత్రమే. పెద్ద కలలు కనడం అభివృద్ధికి తొలి అడుగు. ఆ కలలను కార్యరూపంలోకి తీసుకురావడం చరిత్రను సృష్టించే అడుగు. తెలంగాణ ఆ ప్రయాణంలో విజయవంతం కావాలని ఆశిద్దాం.

ప్రభుదాస్ గండమల్ల
పాలసీ పరిశోధకుడు, పట్టణాభివృద్ధి నిపుణుడు, ధర్మఘంట - బ్యూరో చీఫ్ హైదరాబాద్

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు మార్గం సుగమం..!

-కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు ఫలప్రదం

-ఎస్బీఐకాప్స్ ను కన్సల్టెంట్‌గా నియమించాలని నిర్ణయం

జూన్ 23 (హిందుస్థాన్ మీడియా)

హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1 స్వాధీనం,ఫేజ్-2 విస్తరణకు సంబంధించిన కీలక అంశాలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో జరిపిన చర్చలు సానుకూల ఫలితాన్నిచ్చాయి. రెండు రోజుల పాటు జరిగిన సమావేశాల్లో ప్రాజెక్టుకు సంబంధించిన ఆటంకాలను తొలగించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు.సోమవారం రాత్రి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్,కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డితో సీఎం సమావేశమయ్యారు.అనంతరం మంగళవారం కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో మరో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 విలువ నిర్ధారణ (వాల్యుయేషన్),స్వాధీన ప్రక్రియ, రుణ సేకరణ,రుణ సంస్థ ఎంపిక, ఫేజ్-2



విస్తరణ,నిర్మాణ వ్యయం తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ఎస్బీఐకాప్స్ ను కన్సల్టెంట్‌గా నియమించాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. ఎస్బీఐకాప్స్ సమగ్ర నివేదిక ఆధారంగా మెట్రో ప్రాజెక్టు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నారు. అలాగే ఈ అధ్యయన ప్రక్రియను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున ఒక అధికారి, రాష్ట్ర ప్రభుత్వం తరపున పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శిని సమ న్వయ అధికారులుగా నియమించాలని సమా వేశంలో నిర్ణయించారు.ఈ నిర్ణయాలతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణ ప్రక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రైతు ప్రయోజనాలను కాపాడడమే ప్రభుత్వ ధ్యేయం

జూన్ 23 (హిందుస్థాన్ మీడియా)

రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నవీపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. రైతులకు అందిస్తున్న వివిధ పంటలకు సంబంధించిన వంగడాలను, ఎరువులు, క్రిమిసంహారక మందుల నాణ్యతను పరిశీలించారు. నకిలీ, నాసిరకం విత్తనాల పంపిణీ జరగకుండా, ఎక్కడ కూడా రైతులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. రైతులకు సమర్థవంతంగా సేవలు అందించేందుకు వీలుగా రైతు వేదికలలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు మేళా కార్యక్రమాలను రైతులు సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ లో పంటల సాగుకు సరిపడా యూరియా, ఇతర ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయని రైతులకు భరోసా కల్పించారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ సజావుగా జరుగుతోందని, ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని అన్నారు. తెలంగాణాలో సమర్థవంతంగా అమలు అవుతున్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పద్ధతిని దేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని సూచించారు. రైతులు ఎలాంటి అపోహలకు గురి కాకూడదని అన్నారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నానో యూరియా వినియోగంపై కూడా రైతులు దృషిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, వ్యవసాయ అధికారి నవీన్ తదితరులు ఉన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

-డ్రగ్స్, మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి




కొమురవెల్లి, జూన్ 23 (హిందుస్థాన్ మీడియా):

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని రాంసాగర్ గ్రామ సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి సూచించారు. కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చేర్యాల ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్య, ఉపాధి, క్రీడలు మరియు సామాజిక సేవల వైపు దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితం, కుటుంబ వ్యవస్థతో పాటు సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మర్ఫీ, ఎక్సైజ్ సీఐ నరసింహులు, ఎస్సైలు సువర్ణ, సురేష్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణామాలు, యువత భవిష్యత్తుపై పడే ప్రభావం గురించి వివరించారు. మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వీణ, ఉపసర్పంచ్ మల్లారెడ్డి, వార్డు సభ్యులు చింతల కరుణాకర్, గంగుల ఐలయ్య, అక్కెనపల్లి లావణ్య, గుజ్జు చంద్రకళ, నాయకులు ప్రవీణ్ రెడ్డి, చింతల రమేష్, అశ్విందర్ రెడ్డి, దాసరి శేఖర్, దువ్వల అజయ్, ఎదుల కిరణ్, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు

జూన్ 23 (హిందుస్థాన్ మీడియా)



విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. నవీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం అనువైన పరిస్థితులను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పబ్లిక్ స్కూల్ కోసం అందుబాటులో ఉన్న స్థలం, ఇతర వసతులను పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతులు, అధునాతన సౌకర్యాలతో 4 ఎకరాల విస్తీర్ణంలో ఒకే చోట ఒకటవ తరగతి నుండి 12 తరగతి వరకు నాణ్యమైన విద్యా బోధన జరిగేలా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే బోధన్ నియోజకవర్గంలో రూ. 200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కాగా, అధునాతన వసతులతో ప్రభుత్వం నిర్మించదల్చిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు తరగతి గదులతో పాటు, ల్యాబ్ రూమ్ లు, లైబ్రరీ, కంప్యూటర్ గదులు, ఆర్.ఓ ప్లాంట్, బోర్ వెల్ తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకం అయ్యారు. పలు ప్రశ్నలు వేస్తూ, విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. చక్కగా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు చాక్లెట్లు, బహుమతులు అందించి ప్రోత్సహించారు. వీరి వెంట జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

## వీధి వ్యాపారులకు అండగా పీఎం స్వనిధి

జూన్ 23 (హిందుస్థాన్ మీడియా)




వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి పథకం అండగా నిలుస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని న్యూ అంబేద్కర్ స్వనిధి మహోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు మధ్యతరగతి కుటుంబాలకు వ్యాపారం నిర్వహించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రుణాలను అందజేస్తుందన్నారు. ఇందులో భాగంగా మొదటిసారి 10 వేలు ఇస్తారని, వాయిదాలు క్రమంగా చెల్లిస్తే అంతకు మించి రుణాలను ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా విధి వ్యాపారులకు అండగా నిలుస్తున్నారన్నారు. మహిళలు రుణాలు పొందడంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, నగరవాసుల్లో మరింత చైతన్య పెరిగింది అన్నారు. అనంతరం మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. డిజిటల్ పే చేసి పలు వస్తువులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, బీజేపీ కార్పొరేటర్లు బట్టు రాఘవేందర్, మఠం పవన్, జ్యోతి మురళి, కల్పే అర్చనా చిరంజీవి, బంటు ప్రీతి ప్రవీణ్, సువర్ణ వేణుగోపాల్, మెప్మా డీఎంసీ మాధురి లత, ఏడీఎంసి నందన్ రెడ్డి, సీవో లు శోభారాణి, అర్చన, ఆయా బ్యాంక్ మేనేజర్లు, పాల్గొన్నారు.

# క్రీడలు

## -రసవత్తరంగా గోల్డెన్ బూట్ రేస్ !



మెస్సీ ఎంబాప్పే హాలాండ్ ఫుట్‌బాల్ వరల్డ్‌కప్‌లో గోల్డెన్ బూట్ రేసు రసవత్తరంగా మారింది. లియోనిల్ మెస్సీ, కైలియన్ ఎంబాప్పే, ఎర్లింగ్ హాలాండ్ .. ఆ రేసులో ముందున్నారు. ఇప్పటికే మెస్సీ 5 గోల్స్ చేయగా, ఎంబాప్పే, హాలాండ్ నాలుగేసి గోల్స్ చేసి .. గ్రూప్ స్టేజ్‌లోనే రేసులో ఆసక్తి పెంచారు. ఒకప్పుడు ఒక్క గోల్ కొట్టడమే గగనం. కానీ ఇప్పుడు గోల్స్ ఫైరింగ్ నడుస్తోంది. 2026 ఫిఫా వరల్డ్‌కప్‌లో .. టాప్ ప్లేయర్లు గోల్స్ స్కోరింగ్‌లో దూసుకెళ్తున్నారు. గ్రూప్ స్టేజ్‌లోనే ఈ టోర్నీ.. గోల్డెన్ బూట్ రేసుగా మారింది. రెండు మ్యాచ్‌లు ఆడిన అర్జెంటీనా స్టార్ మెస్సీ.. అయిదు గోల్స్‌తో లీడింగ్‌లో ఉన్నాడు. ఇక ఫ్రాన్స్ కెప్టెన్ కైలియన్ ఎంబాప్పే, నార్వే ప్లేయర్ ఎర్లింగ్ హాలాండ్ నాలుగేసి గోల్స్‌తో తర్వాత స్థానాల్లో ఉన్నారు. ఫిఫా ప్రపంచకప్ చరిత్రలో 1954 తర్వాత తొలి సారి తొలి రెండు మ్యాచుల్లోనే ముగ్గురు ఆటగాళ్లు నాలుగేసి గోల్స్ చేశారు. గోల్ స్కోరింగ్‌లో మెస్సీ ముందున్నాడు. వరల్డ్‌కప్‌లోనే రికార్డు స్థాయిలో గోల్స్ చేశాడు. మంగళవారం మ్యాచ్‌లో ఆస్ట్రియాపై రెండు గోల్స్ చేసి .. ఆల్‌టైం గోల్ స్కోరర్‌గా నిలిచాడు. ఇప్పటి వరకు అతను ప్రపంచ కప్ పోటీల్లో 18 గోల్స్ చేశాడు. ఇక 100వ మ్యాచ్ ఆడుతున్న ఎంబాప్పే ఇరాక్‌పై రెండు గోల్స్ చేశాడు. ఇక సెనిగల్‌తో జరిగిన మ్యాచ్‌లో నార్వే ప్లేయర్ హాలాండ్ రెండు గోల్స్ చేశాడు. ఓ ప్లేయర్‌ను మించి మరో ప్లేయర్ తమ పర్ఫార్మెన్స్ ఇస్తున్నారు. ఈ టోర్నీలో ప్రపంచ రికార్డులు భారీగా బ్రేక్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గోల్డెన్ బూట్ కోసం కాదు.. పెద్ద ప్లేయర్లు ఏకంగా ఆల్ టైం రికార్డుపైనే దృష్టి పెట్టినట్లు కనిపిస్తోందని ఓ స్టార్ పేర్కొన్నాడు. జర్మనీ ప్లేయర్ క్లోస్ పేరిట ఉన్న 16 గోల్స్ రికార్డును మెస్సీ బ్రేక్ చేశాడు. 28 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడిన అతను ఇప్పటికే 18 గోల్స్ చేశాడు. ఇక తాజా టోర్నీలో అతను అయిదు గోల్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. మెస్సీ వెంటే ఎంబాప్పే ఉన్నాడు. ఫ్రాన్స్ కెప్టెన్ వరల్డ్‌కప్ మ్యాచుల్లో మొత్తం 16 గోల్స్ చేశాడు. మెస్సీ టార్గెట్‌ను బ్రేక్ చేసే యోచనలో ఎంబాప్పే ఉన్నట్లు తెలుస్తోంది. 25 ఏళ్ల నార్వే ప్లేయర్ హాలాండ్ రెండు మ్యాచుల్లో నాలుగు గోల్స్ చేసి అందర్నీ స్టన్ చేశాడు. తొలి వరల్డ్‌కప్ ఆడుతున్న అతను .. నార్వే తరపున 52 మ్యాచుల్లో 60 గోల్స్ చేశాడు. ఇంగ్లండ్ ప్లేయర్ కేన్ కూడా గోల్స్ రేసులో దూసుకొస్తున్నాడు. 1958లో ఫ్రాన్స్ ప్లేయర్ జస్ట్ ఫొంటేన్ అత్యధికంగా ఆ వరల్డ్‌కప్ టోర్నీలో 13 గోల్స్ చేశాడు. అతని రికార్డును దృష్టిలో పెట్టుకుని తాజా ప్లేయర్లు ఆడుతున్నట్లు భావిస్తున్నారు. గతంలో ఫొంటేన్, గెర్డ్ ముల్లర్(జర్మనీ), సాండర్ కోసిస్(హంగేరీ) ఆటగాళ్లు మాత్రమే వరల్డ్‌కప్ పోటీలో రెండు అంకెల గోల్స్ చేశారు. అయితే ఈ టోర్నీ ముగిసేలోగా ఆ ఆటగాళ్ల లిస్టులో కొత్త ప్లేయర్లు కలిసే అవకాశాలు ఉన్నాయి.

## కల నెరవేరింది -మాటల్లో చెప్పలేను




టీమిండియా జెర్సీలో వైభవ్ సూర్యవంశీ.. వైభవ్ సూర్యవంశీ .. టీమిండియా జెర్సీ అందుకున్నాడు. ఆ అద్భుత క్షణాలకు చెందిన వీడియోను బీసీసీఐ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది. ఇండియన్ జెర్సీ అందుకున్న సూర్యవంశీ మాట్లాడుతూ.. తన కల నెరవేరిందన్నాడు. ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేకపోతున్నట్లు పేర్కొన్నాడు. టీమిండియా జాతీయ జట్టుకు ఎంపిక కావడం తన కెరీర్‌లో గొప్ప సందర్భమని, ఆ ఫీలింగ్‌ను చెప్పేందుకు తన వద్ద మాటలు లేవని బ్యాటింగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తెలిపాడు. తన కల నెరవేసినట్లు అతను పేర్కొన్నాడు. ఐర్లాండ్‌తో జరగనున్న టీ20 మ్యాచ్‌లకు అతన్ని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. జూన్ 26వ తేదీ నుంచి ఆ సిరీస్ జరగనున్నది. ఈ నేపథ్యంలో టీమిండియా ఆటగాళ్లు ధరించే జెర్సీని సూర్యవంశీకి అందించారు.. ఆ ఘటనకు చెందిన వీడియోను బీసీసీఐ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది. తన క్రికెట్ కెరీర్‌లో అతిపెద్ద అడుగు వేయబోతున్నట్లు వైభవ్ చెప్పాడు. 15 ఏళ్ల వయసులోనే సూర్యవంశీ జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున అతను 776 రన్స్ చేసిన విషయం తెలిసిందే. తన అనుభూతిని మాటల్లో చెప్పలేకపోతున్నానని, బ్యాట్ పట్టిన తొలి రోజు నుంచి, క్రికెట్ గ్రౌండ్‌లో ప్రాక్టీస్‌కు వెళ్లిన క్షణం నుంచి .. ఇప్పుడు తన కల నెరవేరినట్లు వైభవ్ తెలిపాడు. తన జర్నీలో అతిపెద్ద అడుగు పూర్తి అయ్యిందని, ఆ ఫీలింగ్‌ను మాటల్లో వర్ణించలేకపోతున్నట్లు ఓ వీడియోలో వైభవ్ పేర్కొన్నాడు. బీహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన టీనేజర్ సూర్యవంశీ తొలిసారి 2025 ఐపీఎల్‌లో ఆడాడు. 14 ఏళ్ల 32 రోజుల వయసున్నపుడు అతను గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీ చేశాడు. 2025, ఏప్రిల్ 28వ తేదీన అతను ఆ సెంచరీ స్కోర్ చేశాడు. బెల్‌ఫాస్ట్‌లో ఐర్లాండ్‌తో జూన్ 26 లేదా 28వ తేదీన జరగనున్న మ్యాచ్‌లో సూర్యవంశీ అంతర్జాతీయ మ్యాచుల్లో అరంగేట్రం చేయనున్నాడు. ఒకవేళ ఐర్లాండ్ లేదా ఇంగ్లండ్‌తో జరిగే సిరీస్‌లో అతను అరంగేట్రం చేస్తే, అప్పుడు అతి పిన్న వయసులో అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన క్రికెటర్‌గా రికార్డు క్రియేట్ చేస్తాడు. గతంలో సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఆ రికార్డును అతను అధిగమించనున్నాడు. సచిన్ 16 ఏళ్ల 205 రోజులు ఉన్న సమయంలో ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు.

## ఫిఫా ప్రపంచకప్‌లో కాబో మరో సంచలనం



ఫిఫా ప్రపంచకప్‌లో చిరు దేశం కాబో వెర్డె తన సంచలన ప్రదర్శనను కొనసాగిస్తోంది. గత వారం టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన స్పెయిన్‌ను నిలువరించి సాకర్ సామ్రాజ్యంలో ప్రకంపనలు సృష్టించిన కాబో ఈసారి రెండు సార్లు ప్రపంచ చాంపియన్ ఉరుగ్వేను అడ్డుకుంది. సోమవారం హోరాహోరీగా సాగిన గ్రూప్-హెచ్ పోరులో 2-2తో ఉరుగ్వేను నిలువరించింది. మ్యాచ్ 21వ నిమిషంలోలభించిన ఫ్రీ కిక్‌ను కాబో ప్లేయర్ కెవిన్ పినా నెట్‌లోకి పంపి ప్రపంచకప్ చరిత్రలోతమ దేశానికి తొలి గోల్ సాధించి సరికొత్త అధ్యాయాన్ని లిఖించాడు. దాంతో కాబో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లగా స్టేడియంలోని ఉరుగ్వే అభిమానులు సైలెంట్ అయ్యారు. ఈ గోల్ ఇచ్చుకున్న తర్వాత ఉరుగ్వే పట్టుబిగించింది. తొలి అర్ధభాగం చివర్లో ఉరుగ్వే తరఫున మ్యాక్సీ అరౌజో (44వ ని), అగస్టిన్ కానోబియో (45+6వ ని) వెంటవెంటనే చెరో గోల్ సాధించడంతో ఉరుగ్వే 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. అయినా కాబో ఏమాత్రం వెనక్కుతగ్గలేదు. రెండో అర్ధభాగంలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి వచ్చిన కాబో ప్లేయర్ హెలియో కొన్ని నిమిషాలకే సంచలనం సృష్టించాడు. 61వ నిమిషంలో ఉరుగ్వే ఆటగాడు మథియాస్ ఒలివెరా చేసిన తప్పుడు పాస్‌ను అనుకూలంగా మార్చుకున్న హెలియో.. కీపర్ ముస్లెరా తన స్థానంలో లేకపోవడాన్ని గమనించి ఖాళీ నెట్‌లోకి బంతిని పంపి 2-2తో స్కోరును సమం చేశాడు. ఆఖర్లో ఉరుగ్వే గోల్ కోసం చేసిన ప్రయత్నాలను కాబో డిఫెన్స్ సమర్థవంతంగా తిప్పికొట్టి మ్యాచ్‌ను డ్రాగా ముగించింది.

# బిజినెస్

## ఎలాన్ బై క్యాంపస్'ను పరిచయం చేస్తోంది క్యాంపస్ యాక్టివ్‌వేర్





భారతదేశంలో ప్రముఖ స్పోర్ట్స్ మరియు అథ్లీజర్ ఫుట్‌వేర్ బ్రాండ్ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది క్యాంపస్. ఎన్నో ఏళ్లుగా నాణ్యమైన ఉత్పత్తుల ద్వారా విశేష సేవలు అందిస్తున్న క్యాంపస్ యాక్టివ్‌వేర్ లిమిటెడ్.. స్టైల్, కంఫర్ట్ కోరుకునే ఆధునిక పురుషుడి కోసం 'ఎలాన్ బై క్యాంపస్'ను ప్రారంభించింది. ఈ ప్రారంభం ద్వారా, అభివృద్ధి చెందుతున్న నియో-క్యాజువల్ ఫుట్‌వేర్ విభాగంలోకి ప్రవేశిస్తున్నట్లు ఇవాళ సగర్వంగా ప్రకటించింది. ఈ ప్రారంభోత్సవానికి గుర్తుగా, ప్రఖ్యాత నటుడు జిమ్ సర్భ్ నేతృత్వంలో బ్రాండ్ యొక్క లేటెస్ట్ క్యాంపెయిన్ 'మోస్ట్ ఎలిగెంట్ మ్యాన్ ఇన్ టౌన్' మొదలుపెట్టింది. ఆయన విలక్షణమైన వ్యక్తిత్వం మరియు నిరాడంబరమైన ఆత్మవిశ్వాసం ఈ కలెక్షన్ స్ఫూర్తికి మరింత జీవం పోశాయి. ఈ ప్రారంభోత్సవం, మారుతున్న వినియోగదారుల అభిరుచులు మరియు జీవనశైలి అవసరాలను తీర్చడానికి, క్యాంపస్ యాక్టివ్‌వేర్ యొక్క పోర్ట్ ఫోలియోను స్పోర్ట్స్ మరియు అథ్లీజర్ కు మించి విస్తరింపజేస్తుంది. జీవితంలోని వివిధ సందర్భాలలో సునాయాసంగా మెరుపు వేగంతో కదిలి వెళ్లే పురుషుల కోసం రూపొందించబడింది ఈ 'ఎలాన్ బై క్యాంపస్'. దీనిద్వారా, ఉన్నతమైన స్టైల్‌ను రోజంతా సౌకర్యంతో మేళవించి, సాంప్రదాయ ఫార్మల్ ఫుట్‌వేర్‌కు ఒక సొగసైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. ఈ కలెక్షన్ లో ఉన్నతమైన డిజైన్ రావడం వల్ల ఇది రోజువారీ వాడకానికి అనువుగా ఉంటుంది. ఇది ఆఫీసు వేళలు, వ్యాపార సమావేశాల నుండి డిన్నర్ ప్లాన్‌లు, వారాంతపు విహారయాత్రలు మరియు మధ్యలో వచ్చే అన్ని సందర్భాలకూ అప్రయత్నమైన ఎంపికగా నిలుస్తుంది. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా విజువల్ గా అద్భుతంగా ఉన్న క్యాంపెయిన్ ఫిల్మ్ ని లాంచ్ చేశారు. అన్నింటికి మించి ప్రశాంతమైన వృత్తి నిపుణుడు, చురుకైన ప్రయాణికుడు మరియు భావాలను వ్యక్తపరిచే ఫ్యాషన్ ప్రియుడు. కదలిక, భావోద్వేగం మరియు సినిమాటిక్ దృశ్య భాష ద్వారా, ఈ చిత్రం హుందాతనాన్ని ఒక సహజ లక్షణంగా, ప్రదర్శన కన్నా నిశ్శబ్ద ఆత్మవిశ్వాసం, బహుముఖ ప్రజ్ఞ మరియు ఉనికితో నిర్వచించబడిన ఒక వైఖరిగా ప్రదర్శిస్తుంది.

## సుందరం ఫైనాన్స్ ఖమ్మం బ్రాంచ్‌లో 25 ఏళ్ళు




సుందరం ఫైనాన్స్ తన ఖమ్మం బ్రాంచ్ 25 ఏళ్ల నిరంతర సేవను పూర్తి చేసిన సందర్భంగా ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. ఇది కేవలం కాలాన్ని జరుపుకోవడం మాత్రమే కాదు, కస్టమర్లతో ఉన్న దీర్ఘకాలిక భాగస్వామ్యం, ఉద్యోగుల అంకితభావం మరియు వారి కుటుంబాల మద్దతును గుర్తించడం కూడా. "సుందరం ఫైనాన్స్‌లో మమ్మల్ని నిలబెట్టేది కేవలం దీర్ఘకాలికత కాదు, నిజాయితీ, న్యాయం మరియు సేవ అనే ఆత్మ. ఈ బ్రాంచ్ నిలబడింది ఎందుకంటే ఇది తన విలువలను పాటించిందిమరియు ఇది సేవ చేసే సమాజానికి చెందినది." అని సుందరం ఫైనాన్స్ ఆంధ్రా ప్రాంత ఉపాధ్యక్షుడు మరియు హెడ్ శ్రీ ఎస్. బాలసుబ్రహ్మణియన్ అన్నారు. "2000లో స్థాపించబడిన ఖమ్మం బ్రాంచ్, ఖమ్మంలో ఆర్థిక ప్రాప్యతను విస్తరించడంలో కీలక పాత్ర పోషించింది, తరచుగా ప్రధాన ఆర్థిక వ్యవస్థకు అందని కస్టమర్లకు సేవలు అందించింది. చిన్న వ్యాపార యజమానులు, మొదటిసారి రుణగ్రహీతలు, స్వయం ఉపాధి నిపుణులు మరియు రవాణా నిర్వాహకులు ఈ బ్రాంచ్‌లో విశ్వసనీయ ఆర్థిక భాగస్వామిని కనుగొన్నారు" అని ఖమ్మం రిటైల్ బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ కాసి మురళి కృష్ణ అన్నారు. ఈ బ్రాంచ్ కేవలం ఆర్థిక సహాయం కోసం మాత్రమే నిలబడలేదుఇది పారదర్శకత, గౌరవం మరియు మానవీయ స్పర్శ కోసం నిలబడింది, తరతరాల కస్టమర్లకు జీవనోపాధి నిర్మించడంలో మరియు ధైర్యంగా జీవించడంలో సహాయపడింది. ఖమ్మం బ్రాంచ్ బలం దాని ప్రజలలో ఉంది. అనేక మంది ఉద్యోగులు తమ కెరీర్‌లో ముఖ్యమైన భాగాన్ని ఇక్కడ గడిపారు, కేవలం నైపుణ్యంతో కాకుండా నిజాయితీ, అనుకంప మరియు లక్ష్యంతో సేవ చేశారు. వారి బంధం కస్టమర్లతో లావాదేవీలకు మించి ఉందిఇది పరస్పర గౌరవం మరియు పంచుకున్న పురోగతిపై నిర్మించబడింది. ఈ మైలురాయి ఉద్యోగుల కుటుంబాలను కూడా గౌరవిస్తుంది, వారు ప్రతి విజయానికి నిశ్శబ్దంగా వెనుక నిలబడ్డారు.

## పోర్షే ఉద్యోగుల్లో గుబులు..!




త్వరలో కొత్త పొదుపు ప్రణాళిక ప్రముఖ జర్మన్ స్పోర్ట్స్ కార్ల తయారీ సంస్థ పోర్షే తన ఖర్చులను తగ్గించుకునే క్రమంలో రెండో విడత వ్యయ నియంత్రణ ప్యాకేజీని జులై నాటికి ఖరారు చేయాలని నిర్ణయించింది. ఫ్యాక్టరీ సెలవులకు ముందే ఉద్యోగ సంఘాలతో ఒప్పందం కుదుర్చుకుని.. సిబ్బందికి భవిష్యత్తుపై స్పష్టతనివ్వాలని సిఇఒ మైఖేల్ లైటర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారని తెలుస్తోంది. గతేడాది 2,000 మంది తాత్కాలిక ఉద్యోగులను తొలగించిన కంపెనీ.. రాబోయే కొన్నేళ్లలో మరో 1,900 ఉద్యోగాలను తగ్గించాలని ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. దీంతో తాజా పొదుపు చర్యల ప్రకటనతో తమ ఉద్యోగాలు ఎక్కడ పోతాయోనని వారిలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి..అంతర్జాతీయ సుంకాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా 2026 మొదటి త్రైమాసికంలో లాభాలు తగ్గడంతో పోర్షే ఈ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. గత ఏడాది 2.8 లక్షల కార్లను విక్రయించిన సంస్థ ఇకపై తక్కువ ఉత్పత్తి సామర్థ్యంతోనే అధిక లాభాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో సోదర సంస్థ ఆడితో కలిసి పనిచేయడంతో పాటు, వ్యయాలను తగ్గించుకునే దిశగా వ్యూహాలను అమలు చేస్తోంది.

# ‘ది పారడైజ్’ రిలీజ్‌పై క్లారిటీ వచ్చినట్టేనా

న్యాచురల్ స్టార్ నాని హీరోగా, యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం ‘ది పారడైజ్’పై ప్రేక్షకుల్లో రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ‘దసరా’ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత ఈ కాంబినేషన్ మరోసారి కలిసి పని చేస్తుండటంతో సినిమా ప్రకటించినప్పటి నుంచే భారీ ఆసక్తి నెలకొంది. అయితే ఈ చిత్రం విడుదల తేదీ విషయంలో గత కొంతకాలంగా అనేక వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 మార్చిలో విడుదల చేయాలని మేకర్స్ భావించినట్లు ప్రచారం జరిగింది. అనంతరం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కారణంగా విడుదలను ఆగస్టుకు వాయిదా వేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆగస్టు విడుదలకు సంబంధించి కూడా అధికారిక ప్రకటన రాకపోవడంతో సినిమా డిసెంబర్‌కు వెళ్లే అవకాశముందని సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం ‘ది పారడైజ్’ను సెప్టెంబర్ 25, 2026న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం ‘ది పారడైజ్’ షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సినిమాను అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ప్రతి సన్నివేశాన్ని ప్రత్యేకంగా డిజైన్ చేస్తూ, పాన్ ఇండియా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని మేకింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలుస్తోంది. సినిమా బడ్జెట్ కూడా




అంచనాలను దాటి భారీ స్థాయికి చేరినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అయినప్పటికీ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి నమ్మకంతో ఉన్నారట. కంటెంట్, మేకింగ్ స్కేల్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. మరోవైపు కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక ప్రతినాయక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ‘ది పారడైజ్’ రిలీజ్‌పై క్లారిటీ వచ్చినట్టేనాబాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కూడా ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు.అలాగే బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు, తనికెళ్ల భరణి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ తారాగణం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ‘దసరా’ తర్వాత నాని–శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సంగీతం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని అభిమానులు భావిస్తున్నారు. ‘ది పారడైజ్’ను కేవలం తెలుగు సినిమా కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.

## ‘పెద్ది’ తర్వాత మారిన బుచ్చిబాబు ప్లాన్



టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇప్పుడు బుచ్చిబాబు తన పని విధానంలో కీలకమైన మార్పుకు సిద్ధమవుతున్నారనే చర్చ ఇండస్ట్రీలో జోరుగా సాగుతోంది. ‘ఉప్పెన’ సినిమాతో దర్శకుడిగా అద్భుతమైన అరంగేట్రం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నారు. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించకుండా, తన రెండో చిత్రానికి అవసరమైన కథ, పాత్రలు, ప్రీ–ప్రొడక్షన్ పనులపై చాలా సమయం కేటాయించారు. ఇక లాంగ్ గ్యాప్‌లకు గుడ్‌బై టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దీంతో ‘ఉప్పెన’ తర్వాత ఆయన తదుపరి చిత్రం కోసం అభిమానులు, సినీ పరిశ్రమ దాదాపు కొన్ని సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. చివరకు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన ‘పెద్ది’ ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ‘పెద్ది’ విజయం బుచ్చిబాబు కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలిచింది. గ్రామీణ నేపథ్యం, భావోద్వేగాలతో కూడిన కథనం, పాత్రల రూపకల్పన, విజువల్ ట్రీట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆయన కథ చెప్పే తీరు, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానానికి విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభించాయి. అయితే ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ‘పెద్ది’ తర్వాత బుచ్చిబాబు గతంలా సంవత్సరాల తరబడి విరామం తీసుకోవాలని భావించడం లేదట. కొంతకాలం విశ్రాంతి తీసుకున్న తర్వాత వెంటనే కొత్త కథలపై దృష్టి పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. స్టోరీ డెవలప్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేసి, గతంతో పోలిస్తే చాలా తక్కువ సమయంలోనే తన తదుపరి సినిమాను ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో పోటీ తీవ్రంగా పెరిగింది. ఒక దర్శకుడు వరుస విజయాలను కొనసాగించాలంటే తక్కువ వ్యవధిలోనే కొత్త ప్రాజెక్ట్‌లను ప్రకటించడం కూడా కీలకంగా మారింది. ఈ విషయాన్ని బుచ్చిబాబు కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. అందుకే ఈసారి కథా రచన, ప్రీ–ప్రొడక్షన్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి తదుపరి సినిమాను త్వరగా పట్టాలెక్కించాలని ఆయన భావిస్తున్నారని సమాచారం. ముఖ్యంగా పలువురు స్టార్ హీరోలతో ఆయన కాంబినేషన్‌లపై సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం ఆయన పూర్తిగా కొత్త కథ అభివృద్ధిపైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

## ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’తో మరోసారి గ్లోబల్ స్టేజ్‌పై ప్రభాస్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు మరో సర్‌ప్రైజ్ అందించారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ‘బాహుబలి’ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న కొత్త యానిమేషన్ ప్రాజెక్ట్ ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’కు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ప్రభాస్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ అభిమానుల్లో భారీ ఆసక్తిని పెంచారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. యానిమేషన్ రూపంలో ప్రభాస్ యోధుడి అవతారంలో కనిపించడం అభిమానులకు గూస్‌బంప్స్ కలిగిస్తోంది. ‘బాహుబలి’ ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక యానిమేషన్ ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఫ్రాన్స్‌లోని ‘అన్నెసీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026’లో ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’ ఎంపిక కావడం భారతీయ సినీ పరిశ్రమకు గర్వకారణంగా మారింది. ఈ ఫెస్టివల్‌లో నిర్వహించే ‘వర్క్ ఇన్ ప్రోగ్రెస్’ సెషన్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యానిమేషన్ రంగానికి చెందిన ప్రముఖులు, స్టూడియోలు, నిర్మాతలు, దర్శకుల సమక్షంలో ఈ ప్రాజెక్ట్ ప్రదర్శించబడనుండటం విశేషం. ప్రభాస్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఆయన చేసిన పోస్ట్ కొద్ది నిమిషాల్లోనే లక్షలాది లైక్స్, వేలాది కామెంట్లను సొంతం చేసుకుంది. ఈ యానిమేషన్ చిత్రాన్ని ఆర్కా మీడియా వర్క్స్ నిర్మిస్తోంది. ఆకట్టుకుంటున్న డార్లింగ్ లుక్ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు మరో సర్‌ప్రైజ్ అందించారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ‘బాహుబలి’ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న కొత్త యానిమేషన్ ప్రాజెక్ట్ ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’కు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ప్రభాస్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఫెస్టివల్‌లో నిర్వహించే ‘వర్క్ ఇన్ ప్రోగ్రెస్’ సెషన్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యానిమేషన్ రంగానికి చెందిన ప్రముఖులు, ‘బాహుబలి’ ఫ్రాంచైజీని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈ ప్రాజెక్ట్‌కు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ యానిమేషన్ దర్శకుడు ఇషాన్ శుక్లా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఎటర్నల్ వార్ ప్రాజెక్ట్ అన్నెసీ యానిమేషన్ ఫెస్టివల్‌కు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. మా టీమ్ నిజంగా అద్భుతమైన పనిని చేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను ప్రపంచం ఎప్పుడెప్పుడు చూస్తుందా అని నేను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను” అని పేర్కొన్నారు. ‘బాహుబలి’ మరియు ‘బాహుబలి 2’ చిత్రాలు భారతీయ సినిమా చరిత్రలో ఎన్నో రికార్డులను సృష్టించాయి. ప్రభాస్‌ను గ్లోబల్ స్టార్‌గా నిలబెట్టిన ఈ ఫ్రాంచైజీ ఇప్పుడు యానిమేషన్ రూపంలో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

## ‘మా ఇంటి బంగారం’పై చిరంజీవి ప్రశంసలు

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన ‘మా ఇంటి బంగారం’ చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. జూన్ 19న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమంత, రాజ్ నిడిమోరు దంపతులతో పాటు దర్శకురాలు నందిని రెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులను తన నివాసానికి ఆహ్వానించిన ఆయన, సినిమా విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చూసిన అనంతరం చిరంజీవి తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మా ఇంటి బంగారం చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అందంగా మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అని పేర్కొన్నారు. అలాగే సమంత నటనను ప్రత్యేకంగా ప్రశంసించిన ఆయన, సమంత నటన అద్భుతంగా ఉంది. ముఖ్యంగా చీరకట్టులో ఆమె చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇటువంటి మహిళా ప్రాధాన్య చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమకు అవసరం. ఈ విజయానికి సమంత, నందిని రెడ్డి, రాజ్ మరియు మొత్తం చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. మరోవైపు జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత, రాజ్ దంపతులకు ప్రత్యేక అభినందనలు అని ఆయన పేర్కొన్నారు. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. ముఖ్యంగా “కొత్త అధ్యాయం” అనే పదం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన



పాత్రలో నటించిన ‘మా ఇంటి బంగారం’ చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత, రాజ్ దంపతులకు ప్రత్యేక అభినందనలు అని ఆయన పేర్కొన్నారు. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. ముఖ్యంగా “కొత్త అధ్యాయం” అనే పదం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన ‘మా ఇంటి బంగారం’ చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. జూన్ 19న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో పాటు దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత, రాజ్ దంపతులకు ప్రత్యేక అభినందనలు అని ఆయన పేర్కొన్నారు. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. ముఖ్యంగా “కొత్త అధ్యాయం” అనే పదం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన ‘మా ఇంటి బంగారం’ చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది.






Publisher: AKULA SWATHI , printed at SUNDAY PRINTING PRESS, FLAT. NO.363B,1st FLOOR,MADHAVARAM NAGAR COLONY ,RANGAREDDY, TELANGANA - 500072 .
Published at H.NO.15-56/1, Village & Mandal CHERIAL , SIDDIPET District ,Telangana state - 506223, Editor :THADEM PRASHANTH Cell :9000306455